ప్రజల మాట ప్రగతి బాట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

## మంత్రి కేటీఆర్ రోడ్‌షోను జయప్రదం చేయండి

కుత్బుల్లాపూర్,నవంబర్15: ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు సాయంత్రం కుత్బుల్లాపూర్‌లో మంత్రి కేటీఆర్ ప్రజాశీర్వాద రోడ్‌షోను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే, పార్టీ అభ్యర్థి కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులు బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సాయంత్రం 7 గంటలకు ఐడీపీఎల్ చౌరస్తా, 8 గంటలకు సాగర్ హోటల్, షాపూర్‌నగర్‌లో రోడ్‌షో జరుగుతుందని, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత

### పోలీస్ కమిషనర్ స్టీఫెన్‌రవీంద్ర

జీడిమెట్ల,నవంబర్15: రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని సైబరాబాద్ పోలీస్‌కమీషనర్ స్టీఫెన్‌రవీంద్ర సూచించారు. బాలానగర్ డీసీపీ కార్యాలయంలో బుధవారం బాలానగర్‌డీసీపీ టి.శ్రీనివాసరావు, మేడ్చల్‌డీసీపీ శబరీష్, మేడ్చల్‌ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసరావు తోకలసి సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్నికల విధులకు సంభంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బందికి నిభంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పోలింగ్‌లో పాల్గొనేలా ఇతరవిభాగాల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. విధులపై సరైన ప్రణాళిక, ఆయాఅంశాలపై స్పష్టతతో వ్యవహరించాలని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం కలిగిఉండాలన్నారు. సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలు, ఎన్నికల విధులకు ఆటంకం కలిగించే వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా అసాంఘిక, గొడవలకు పాల్పడే అవకాశం ఉన్నవారిని బైండోవర్ చేసినట్టు చెప్పారు. సమావేశంలో స్పెషల్‌బ్రాంచి డీసీపీఅశోక్‌కుమార్, అడిషనల్‌డీసీపీ రవికుమార్, ఏసీపీలు, సీఐలు , ఎలక్షన్‌సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విప్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్,నవంబర్15: ప్రభుత్వవిప్, ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజును కుత్బుల్లాపూర్‌నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు,సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుదవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ, తమ కాలనీలు, బస్తీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానికనేతలు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ బరీలో 15 మంది అభ్యర్థులు

కుత్బుల్లాపూర్,నవంబర్15: కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం బరిలో 15 మంది అభ్యర్థులు నిలిచిన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు బుధవారం అధికారికంగా ప్రకటన వెల్లడి చేశారు. స్క్రూట్నీ అనంతరం మిగిలిన అభ్యర్థుల్లో 20 మంది ఉండగా వారిలో ఏడుగురు అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకోగా ఇంకా 15 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన్నట్లు తెలిపారు.

### నామినేషన్లను ఉపసంహరించుకున్న వారు..

బుర్మ ధనలక్ష్మి(ఇండిపెండెంట్) యెశ్‌తివారీ(యుగ తులసీపార్టీ), లొడంగి శ్రావణ్‌కుమార్(ఇండిపెండెంట్), యాదగిరి మంత్రి(అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్స్ రిఫామ్స్ పార్టీ), దొంతుల భిక్షపతి(ఇండిపెండెంట్), ఆర్.సుబేందర్‌సింగ్(ఆల్ ఇండియా హిందుస్తాన్ కాంగ్రెస్ పార్టీ), ఎన్.విష్ణుకుమార్(ఇండిపెండెంట్)

### బరిలో నిలిచింది వీరే...

కాగా మిగిలిన 15 మంది అభ్యర్లు బరిలో నిలవగా వారిలో కూన శ్రీశైలంగౌడ్ (భాజాపా), మహ్మద్ అహ్మద్ లర్మ(బహుజన సమాజ్ పార్టీ), కేపీ వివేకానంద్(బీఆర్‌ఎస్), హన్మంత్‌రెడ్డి కొలన్(కాంగ్రెస్), కార్తీక్‌యాదవ్ మేకల (సమైఖ్యాంధ్ర పరిరక్షణ సమితి), చౌదరిగారి స్వాతిక(విద్యార్థుల రాజకీయ పార్టీ), తోట సువర్ణ(ఇండియా ప్రజాబంధు పార్టీ), దొంతుల రమేశ్‌ముదిరాజ్(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), మహ్మద్ వజీద్(నవరంగ్ కాంగ్రేస్ పార్టీ), రవీందర్( మార్కిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా(యునైటెడ్), దుర్గారావు దూలం(ఇండిపెండెంట్), ముత్యాపాగ శివకుమార్(ఇండిపెండెంట్), మహ్మద్ మహిసన్(ఇండిపెండెంట్), శ్రీనివాస్‌రెడ్డి బెజిలి(ఇండిపెండెంట్), సాయికుమార్ పంతుల(ఇండిపెండెంట్)లు బరిలో నిలిచినట్లు అధికారులు వెల్లడించారు.


## వివేకానంద్‌కే మైనార్టీల మద్దతు

జగద్గిరిగుట్ట, నవంబర్ 15:కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్‌కే తాము ఓట్లేస్తామని పలువురు ముస్లిం ప్రతినిధులు స్పష్టం చేశారు. జగద్గిరిగుట్ట డివిజన్ శ్రీనివాసనగర్‌లో మంగళవారం రాత్రి కార్పొరేటర్ జగన్ మైనార్టీనేతలతో సమావేశం నిర్వహించారు. తెలంగాణా ఏర్పడ్డాక కేసీఆర్ మైనార్టీల సంక్షేమంకోసం అనేక పథకాలు అమలు చేశారని కార్పొరేటర్ వారికి వివరించారు. మెరుగైన శాంతిభద్రతలతో పాటు అన్నివర్గాల వేడుకలు కలసి చేసుకుంటున్నామని తెలిపారు. సయ్యద్‌రషీద్, రుద్రఅశోక్, మైనార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంక్షేమం మెచ్చి బీఆర్‌ఎస్‌లో చేరికలు

### వివిధ పార్టీల నేతలను సాదరంగా ఆహ్వానించిన బీఆర్‌ఎస్ అభ్యర్థి కే.పీ వివేకానంద్

జీడిమెట్ల, నవంబర్ 15: దుండిగల్ మున్సిపల్ పరిధి బహదూర్ పల్లిలో మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణాయాదవ్ 200 మందితో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలను కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ శంబీపూర్ కృష్ణ, బీఆర్‌ఎస్ దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ పి.పద్మారావు, కౌన్సిలర్లు సుజాత, వెంకటేశ్, సత్యనారాయణ, నవనీత మల్లేశ్, భరత్ కుమార్, సీనియర్ నాయకులు సంగీత శ్రీనివాస్, ఎస్.పద్మారావు, ఫాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు ఎం.శ్రీకాంత్, నాయకులు శివ యాదవ్, అశోక్ యాదవ్, శ్యామ్ రావు, నర్సింగ్ రావు, బాలరాజు యాదవ్, జనార్దన్, వెంకటేశ్, ఆంజనేయులు, సీతంనాయుడు, వెంకటేశ్‌గౌడ్, శ్రీను పాల్గొన్నారు.



బహదూర్ పల్లిలో పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పుతున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కాపు సంఘం నాయకులకు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, చిత్రంలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

- సుభాష్‌నగర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు అడపా శేషు, ఎం.ఎస్.వాసు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు అకిశెట్టి రంగలతో పాటు 50 మంది కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్, శ్రీనివాస రాజు, కటింగ్ శ్రీనివాస్, ప్రకాశ్, భద్రయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన గాజులరామారానికి చెందిన మహిళలతో కే.పీ వివేకానంద్

- గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ సాగర సంఘం సభ్యులు 50 మంది బీఆర్‌ఎస్ నాయకులు కిషోర్ , శ్రీనివాస్, సాయిబాబా, అజయ్ గుప్తల ఆధ్వర్యంలో 50 మంది ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు విజయ్ రామిరెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కమలాకర్, చిన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.
- కుత్బుల్లాపూర్ కాపు సంఘం నాయకులు విల్లా మూర్తి ఆధ్వర్యంలో 50 మంది ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అండగా నిలవండి..

### ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా బీఆర్‌ఎస్ నేతలు, ప్రజాప్రతినిధుల ప్రచారం..

దుండిగల్,నవంబర్15: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌కు అండగా నిలిచి, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ నిజాంపేట్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు ఈ నెల 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని బీఆర్‌ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రతులను అందజేస్తు బీఆర్‌ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలమద్దతుతో కేసీఆర్ మరోసారి సీఎం పీఠాన్ని అధిష్టించడం ఖాయమన్నారు.



బహదూర్‌పల్లిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ




బౌరంపేట్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

- గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంటసర్కిల్ల పరిధి, వివిధ డివిజన్‌లలోని కాలనీలు, బస్తీలల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు, కార్పొరేటర్లు, నేతలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.
- దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లి,గాగిల్లాపూర్‌లల్లో మంగళవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వివేకానంద్, దుండిగల్ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ,మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మద్దికుంట సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బహదూర్‌పల్లికి చెందిన పలువురు యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు.




బాచుపల్లిలోని సాయిఅనురాగ్‌కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి



కుత్బుల్లాపూర్ సర్కిల్, పంచశీల కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ తదితరులు



17వ డివిజన్ కౌసల్యకాలనీలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభిస్తున్న నిజాంపేట్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ ఆగంరాజు ముదిరాజ్, సీనియర్ నాయకుడు కొలన్ గోపాల్‌రెడ్డి తదితరులు



నిజాంపేట్ కార్పొరేషన్ 19వ డివిజన్‌లో జరిగిన ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, నిజాంపేట్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయప్రసాద్ తదితరులు